

యాదాద్రిలో ఎమ్మెల్యే 'మర్రి' పూజలు

మల్కాజిగిరి, ఫిబ్రవరి 11: శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి దీవెనలు అందరిపై ఉండాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, సర్కిల్ జేఏసీ అధ్యక్షుడు వెంకన్న, పరశురాం రెడ్డి, మురుగేష్, రాముయాదవ్, జీకే హన్మంతరావుపాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డిని సత్కరిస్తున్న నాయకులు

మల్లాపూర్, ఫిబ్రవరి 11: కార్పొరేటర్‌గా 2వ సారి ఎన్నికై, నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డిని మంగళవారం వార్డు కార్యాలయంలో కాలనీ వాసులు, స్థానిక నాయకులు పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల ఆదరాభిమానాలతో మల్లాపూర్ డివిజన్‌కు తొమ్మిది సంవత్సరాల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని, డివిజన్‌లో ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా ప్రధాన సమస్యలను పరిష్కరించానని పేర్కొన్నారు. కార్పొరేటర్‌గా తొమ్మిది సంవత్సరాలుగా సహాయ సహకారాలు అందించిన ప్రజలకు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జాతీయస్థాయి క్రీడాపోటీల్లో ప్రతిభ

బాలానగర్, ఫిబ్రవరి 11 : జాతీయస్థాయి క్రీడా పోటీల్లో కూకట్‌పల్లి డిపోకు చెందిన ఇద్దరు కండక్టర్లు ప్రతిభ కనబరిచారు. మంగళవారం కూకట్‌పల్లి డిపో మేనేజర్ హరి జాతీయస్థాయి క్రీడాపోటీల్లో ప్రతిభ కనబరిచిన కండక్టర్లు శ్రీదేవి మంజులను శాలువా తో సన్మానించారు. జనవరి 31 నుంచి ఈ నెల నాలుగు వరకు జరిగిన జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీల్లో సిల్వర్ బ్రాంజ్ మెడల్స్ సాధించడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ రాజేశ్వరి లతోపాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

రాష్ట్ర స్థాయి క్రీడలను ప్రారంభించిన విద్యాశాఖ కమిషనర్ దేవసేన

పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో క్రీడలను ప్రారంభిస్తున్న సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ ఏ.దేవసేన

రామంతాపూర్,ఫిబ్రవరి 11: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేన అన్నారు.మంగళవారం రామంతాపూర్ ప్రభుత్వ ఇంటర్ పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర స్థాయి క్రీడలను దేవసేన ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆమె విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అన్ని జిల్లాలోనుంచి వచ్చిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి క్రీడల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ వినయ్ కుమార్ మాట్లాడుతూ క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనాథ్, బోర్డు మెంబర్ పుల్లయ్య విద్యార్థులు, అధ్యాపకులు పలు జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.

జాతీయ గీతానికి అవమానం

రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ మైదానంలో మంగళవారం ప్రారంభానికి ముందు జాతీయ గీతానికి అవమానం జరిగింది. కమిషనర్ దేవసేన సాక్షిగా ముందు గీతాన్ని తప్పుగా పాడారు. అంతకు ముందు జాతీయ గీతానికి బదులు వందేమాతరం గీతం అలపించారు. అంతలోనే అదికాదు జనగణమన పాడాలి అని తప్పుగా చదవి జాతీయ గీతాన్ని అవమానించారు. ఈ సన్నివేశం అందరి మందు జరగడంతో అందరు అవాక్కయ్యారు. కమిషనర్ చేతులు మీదుగా బహుమతులు అందజేయడం వల్ల ఎండలో క్రీడాకారులు ఇబ్బందులు పడ్డారు. క్రీడల నిర్వహణలో సమన్వయ లోపం స్పష్టంగా కనబడింది.

కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుంది

తన జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ ఆశీర్వాదం తీసుకుంటున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

ఉప్పల్ ఫిబ్రవరి 11: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ బన్నాల ప్రవీణ్‌కు మంచి రాజకీయ భవిష్యత్తును ఆ భగవంతుడు ప్రసాదించాలన్నారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీకి అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడికి మంచి భవిష్యత్తు గుర్తింపు ఉంటుందన్నారు. బన్నాల ప్రవీణ్ కేటీఆర్‌కు తిరుపతి వేంకటేశ్వర స్వామి లడ్డూను, అభయాంజనేయ స్వామి చందనం, స్వామిప్రసాదాన్ని కేటీఆర్ కు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీత, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్యామ్, సంతోష్ నాయక్, సాయి పాల్గొన్నారు.

ఎంపీటీసీ డ్రాఫ్ట్ పోలింగ్‌స్టేషన్ల జాబితా సిద్ధం

మేడ్చల్‌లో నోటీసు బోర్డుపై జాబితాను ప్రదర్శిస్తున్న ఎంపీడీవో వసంత లక్ష్మి, ఎంపీవో సునీత

మేడ్చల్, ఫిబ్రవరి 11: మేడ్చల్ మండల ఎంపీటీసీ డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ జాబితా ముసాయిదాను నోటీస్ బోర్డులో ఉంచినట్లు ఎంపీడీవో వసంత లక్ష్మి తెలిపారు. మంగళవారం జాబితాను నోటీసు బోర్డులో ఉంచిన సందర్భంగా మాట్లాడుతూ ఈ జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఈనెల 13లోపు మండల్ పరిషత్ కార్యాలయంలో తెలపాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో సునీత పాల్గొన్నారు.

శామీర్‌పేట: ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎంపీటీసీలు స్థానాలను సరిచూసుకోవాలని ఎంపీడీవో మమతాభాయి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ స్థానాల లిస్ట్‌ను మంగళవారం నోటీసు బోర్డులో ప్రదర్శించారు. గ్రామాల ప్రజలు, పార్టీల నేతలు, ఎంపీటీసీ స్థానాలను సరి చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

నేడు కీసరగుట్ట ట్రస్టు బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

కీసర, ఫిబ్రవరి 11: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ఉదయం 9.30 గంటలకు కొత్త ట్రస్టు బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మ, ఆలయ ఈఓ కట్టా సుధాకర్‌రెడ్డి తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

కీసర, ఫిబ్రవరి 11: దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని చీర్యాల్ గ్రామంలో మంగళవారం గ్రామ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో హనుమాను టెంపుల్ వద్ద ఆర్మీ డెంటల్ దవాఖాన, లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానికులకు పలు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధర్మేందర్ పాల్గొన్నారు.

రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

రోడ్లపై చెత్తను పడేయవద్దు

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న శానిటేషన్ అధికారివాణి

పోచారం,ఫిబ్రవరి11: ఇండ్లల్లో వెలువడే చెత్తను రోడ్లపై పడేయవద్దని, చెత్త ఆటోలో వేయాలని పోచారం మున్సిపాలిటీ శానిటేషన్ అధికారి వాణి అన్నారు.

మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతాపసింగారం డబుల్ బెడ్‌రూం సముదాయంలో ఉన్న ప్రజలకు చెత్త సేకరణ,తడి, పొడి చెత్తను వేరు చేయడం అనే అంశాలపై అవగాహన కల్పించారు. చెత్తను రోడ్లపై పడేసిన వారిని గుర్తించి మున్సిపాలిటీ రూ.5వేల వరకు జరిమానా విధిస్తుందని శానిటేషన్ అధికారి ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు,సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

ఉత్తరాల ఉద్యమాన్ని కొనసాగిస్తాం

ఘట్‌కేసర్ పోస్టాఫీసు వద్ద సీఎంకు ఉత్తరాలు పోస్టు చేస్తున్న పూర్వ విద్యార్థులు.

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 11: గురుకుల్ విద్యాలయానికి పూర్వ వైభవం వచ్చేలా, ప్రభుత్వం దిగివచ్చే వరకు ఉత్తరాల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని గురుకుల్ విద్యాలయ పూర్వ విద్యార్థి, ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ అన్నారు. గురుకుల్ విద్యాలయాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి విన్నవించినా ఫలితం లేకపోవడంతో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఉత్తరాల ద్వారా కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కంది ప్రేమ్ కుమార్, వెంకటేశ్, శశిధర్, అభిలాష్, అహ్మద్, కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కూతురు వివాహం వాయిదా

కాప్రా: ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వదిన, (సోదరుడు బండారి వెంకట్‌రెడ్డి భార్య)బండారి పద్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా ఈనెల15న జరుగాల్సిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కూతురు వివాహాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు ఉప్పల్ ఎమ్మెల్యే ప్రకటించారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT : KUSHAIGUDA
E.P.No. 168 of 2024
Between:
Avula Ratna Kumari
...Decree Holder
AND
Ajay Vamshi Infratech Pvt. Ltd. and others **...Judgment Debtor No.1**
S.L.Sundar John
...Judgment Debtor No. 2
NOTICE
Please take notice that the Decree Holder had filed the above Execution Petition in Arbitration Case No. 6 of 2023 against Judgment Debtor Nos. 1 and 2. The Hon'ble Court was pleased to permit the Petitioners to takeout Paper Publication upon Judgment Debtor Nos. 1 and 2.
Hence, make it convenient to appear either personally or through Authorized Counsel on 02-04-2025 for making any objections or otherwise the matter will be adjudicated in due process of law. Hence, this Notice.
[By Order Of The Court]
Sd/- MUPPU RAVINDER REDDY, Advocate
#1-7-317/C-10, Kamala Nagar, ECIL Post, Hyderabad-500 062,
Ph: +91 99127 37999,
Email: advocatemuppu@gmail.com

రోడ్డును కూల్చివేస్తున్న అధికారులు

శిఖం భూమిలో వేసిన సీసీ రోడ్డు తొలగింపు

మేడ్చల్, ఫిబ్రవరి 11: మేడ్చల్ మున్సిపాలిటీ అడ్వెల్లి వేంకటేశ్వర ఆలయం పక్కన ఉన్న శిఖం భూమిలో నుంచి వెంచర్‌కు ప్రయోజనం చేకూర్చేలా వేసిన సీసీ రోడ్డును రెవెన్యూ శాఖ అధికారులు మంగళవారం కూల్చివేశారు. అత్వెల్లి మాజీ సర్పంచ్ యాదగిరి స్థానిక తహసీల్దార్‌తో పాటు కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుకు స్పందించిన అధికారులు జేసీబీ సహాయంతో కూల్చివేశారు.

నేడు వేంకటేశ్వరస్వామి కల్యాణం

కీసర, ఫిబ్రవరి 11: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని భోగారం నిమ్మకాయలగూడెం శ్రీ వేంకటే శ్వరస్వామి వారి కల్యాణాన్ని ఈనెల 12న ఉదయం 8.30గంటలకు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది.

ఓపెన్ కరాటే పోటీల్లో సిల్వర్ మెడల్

ఉప్పల్ ఫిబ్రవరి 11: విశాఖపట్నంలో జరిగిన కరాటే పోటీల్లో విద్యార్థులు ప్రతిభను చాటారు. ఈ మేరకు పతకాలు సాధించి తమ సత్తాను చాటారు. విశాఖపట్నంలో చీఫ్ ఆర్గనైజర్, సీనియర్ మాస్టర్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ద్వితీయ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ కప్ – 2025, కెడిర్ బ్లిట్జ్ తైక్వాండో అకాడమీ, సీనియర్ మాస్టర్ హేమంత్ పర్యవేక్షణలో జయ పృథ్వీ పతకాలు సాధించారు. 50 కేజీల జూనియర్ కేటగిరీ స్పారింగ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించాడు.

కుంభమేళా మృతులకు ఎమ్మెల్యే సంతాపం

ఎంపీ ఈటల రాజేందర్‌కు ఫోన్‌లో విజ్ఞప్తి చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కాప్రా, ఫిబ్రవరి 11: మహాకుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఒకే కుటుంబానికి చెందిన నాచారం రాఘవేంద్రనగర్‌వాసులు ఏడు మంది కుటుంబసభ్యులు ఎన్ హెచ్–30రోడ్డుపై వారు ప్రయాణిస్తున్న మినీ బస్సు సిమెంట్ లోడుతో వస్తున్న లారీని ఢీకొట్టగా అందులో ప్రయాణిస్తున్న నాచారం రాఘవేంద్రనగర్‌కు చెందిన ఏడుగురు మృత్యువాతపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే కోరారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించడంతో పాటు మృతదేహాలకు త్వరగా పోస్ట్‌మార్టం నిర్వహించి నగరానికి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంపీ ఈటల రాజేందర్‌కు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఎప్పటికప్పుడు సమాచారం అందజేయాలని స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్‌కు ఎమ్మెల్యే సూచించారు.

మాదక ద్రవ్యాలు సరఫరా చేస్తున్న వ్యక్తి, విక్రేత అరెస్టు

మాదాపూర్, ఫిబ్రవరి 11: అక్రమంగా మాదకద్రవ్యాలను విక్రయిస్తున్న నిందితులను డీటీఎఫ్ శంషాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. శంషాబాద్ ఏఈఎస్ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమ బెంగాల్ లోని మాల్దా జిల్లాకు చెందిన ఏ1 నిందితుడు అలియుల్ గంజాయి సరఫరా చేస్తున్నాడు. ఉత్తర బెంగాల్ మాల్దా కు చెందిన ఏ2 నిందితుడు నసిముల్ బ్రౌన్ షుగర్, హెరాయిన్ ను విక్రయిస్తున్నాడు. ఈనెల10 న రాత్రి అలియుల్ మాల్దా జిల్లాలో గ్రాముకు రూ. 1500 ఉత్పత్తులను కొనుగోలు చేసి హైదరాబాద్ గచ్చిబౌలిలోని నానాక్ రాం గూడకు వచ్చాడు. వినియోగదారులకు రూ. 5 వేల చొప్పున విక్రయించడానికి లేబర్ కాలనీలోనే నసిముల్ కు డెలివరీ చేశాడు. ఈ క్రమంలో పీటీఎఫ్ శంషాబాద్ డిప్యూటీ కమిషనర్ దశరథ్, ఈఎస్ శంషాబాద్ కృష్ణప్రియ ఆదేశాల మేరకు శంషాబాద్ డీటీఎఫ్ బృందం నానక్ రాం గూడ లోని సుమధుర ఓలింపస్ లేబర్ కాలనీలో నివాసం ఉంటున్న నిందితుల గదిలో బృందం దాడి చేయగా వారి వద్ద హెరాయిన్ ఉన్నట్లు గుర్తించారు. దీంతో వారి వద్ద నుంచి 41 గ్రాముల బ్రౌన్ షుగర్, రెండు మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. ఈ దాడుల్లో డీటీఎఫ్ బృందం ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సిబ్బంది ఫక్రుద్దీన్, మల్లేశ్, నెహ్రూ, నిఖిల్, శాయ శంకర్, శేఖర్ ఉన్నారు.

సుందరీకరణ పనులు వేగవంతం చేయాలి

వివరాలు తెలుసుకుంటున్న బల్దియా కమిషనర్ ఇలంబర్తి

మియాపూర్, ఫిబ్రవరి 11: శేరిలింగంపల్లి జోన్ పరిధిలో బల్దియా కమిషనర్ ఇలంబర్తి హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ట్రాఫిక్ సీపీ జోయస్ డేవిడ్, జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి సహా ప్రాజెక్టు విభాగం, ఇతర అధికారులతో కలిసి మంగళవారం పర్యటించారు. ఐఐటీ, గచ్చిబౌలి ,రాడిసన్ జంక్షన్ వద్ద చేపట్టనున్న కూడళ్ల అభివృద్ధి సుందరీకరణ పనులను కమిషనర్ పరిశీలించారు. ఐఐటీ జంక్షన్ వద్ద కొత్తగా నిర్మించబోయే ఫ్లై ఓవర్ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను ప్రాజెక్టు విభాగం అధికారులతో సమీక్షించారు. జడ్సీ ఉపేందర్ రెడ్డి కూడళ్ల అభివృద్ధికి చేపడుతున్న చర్యలను కమిషనర్‌కు వివరించారు. బల్దియా కమిషనర్ మాట్లాడుతూ.. కూడళ్ల సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా కూడళ్లను అభివృద్ధిపరిచి వాహనాలు సులువుగా ముందుకు సాగేలా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలుగని రీతిలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఐఐటీ జంక్షన్లో చేపట్టనున్న ఫ్లై ఓవర్, అండర్ పాస్ నిర్మాణములకై ఆస్తుల సేకరణ ట్రాఫిక్ అంశాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఐటీ పరిశ్రమలు అధికంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్‌లో రహదారుల విస్తరణ, కూడళ్ల సుందరీకరణ మరింత సౌకర్యాన్ని కలిగించేలా చూడాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

బలవంతపు వసూళ్లకు పాల్పడొద్దు

బాలానగర్, ఫిబ్రవరి 11: ట్రాన్స్ జెండర్లు బలవంతపు వసూళ్లకు పాల్పడకుండా సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని బాలానగర్ సీఐ నరసింహ రాజు అన్నారు. మంగళవారం పీఎస్ ప్రాంగణంలో ట్రాన్స్ జెండర్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. పెండ్లిళ్లు, పేరంటాలు, కూడళ్లలో ఇబ్బందులు పెట్టకుండా ప్రభుత్వ ఉపాధి అవకాశాలు పొందేందుకు ప్రయత్నాలు చేయాలని సూచించారు. హైదరాబాద్ సిటీ పోలీసులు ట్రాన్స్ జెండర్లను ట్రాఫిక్ నియంత్రణ వలంటీర్లుగా నియమించిందని గుర్తు చేశారు. ట్రాన్స్ జెండర్లు కనీస విద్యారత లేకపోవడంతో భిక్షాటనకు అలవాటు పడుతున్నారని పేర్కొన్నారు. ఓపెన్ స్కూళ్లలో విద్యాభ్యాసం చేయవచ్చని సూచించారు. కొందరు సెక్స్ వర్కర్లుగా అవతారం ఎత్తి దుర్భర జీవితాలు గడుపుతున్నారని వాపోయారు.

BEFORE THE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT : HYDERABAD
F.A.NO. 679 OF 2024
Between:
Ch. Parthasaradhi, S/o. Late Narayan, Aged about 77 yrs., Occ: Retd. Govt. Employee, R/o. Flat No. 211, Ram Mohan Towers, HUDA Towers, Saroornagar, R.R. Dist., Hyderabad-035.
...Appellant/Complainant
And
1. M/s. Bhavitha Sri Chit Funds Pvt. Ltd., Rep. by its Managing Director, Regd. Off: 14-1-141, M.G.Road, Warangal-506 002, Telangana.
2. Managing Director, Representing M/s. Bhavitha Sri Chit Funds Pvt. Ltd., Regd. Off: 14-1-141, M.G.Road, Warangal-506 002, Telangana.
3. M/s. Bhavitha Sri Chit Funds Pvt. Ltd., Rep. by its Branch Manager, Off: at Flat No. 301, Bhupathi Chambers, Near ICICI Bank, Habsiguda, Telangana-500 007.
4. Branch Manager, Representing Foreman /M/s. Bhavitha Sri Chit Funds Pvt. Ltd., Off: at Flat No. 301, Bhupathi Chambers, Near ICICI Bank, Habsiguda, Telangana-500 007.
5. Chairman, for M/s. Bhavitha Sri Chit Funds Pvt. Ltd., & Bhavitha Sri Group of Companies, Rep. by its Branch Manager, Off: at Flat No. 301, Bhupathi Chambers, Near ICICI Bank, Habsiguda, Telangana-500 007.

...Respondents/Opposite party
NOTICE TO RESPONDENT NO.1 TO 5 AS DIRECTED BY THE HON'BLE COMMISSION
Take notice that the above named Appellant filed an appeal against the order given in C.C.No.77 of 2022 by the Hon'ble District Consumer Disputes Redressal Commission, L.B.Nagar dated 13-06-2024, against you all the Respondents No.1 to 5, before Hon'ble State Commission.
That you are hereby informed that the above mentioned appeal have been posted on 19-02-2025, and you through your authorized personal in person or through duly instructed Advocate on behalf of you, required to present on the day 19-02-2025 at 10:30 AM, for hearing otherwise the matter may be decided in your absence.
//By order of Hon'ble Commission//
VENKATA PRAVEEN PATI,
H.No. S1/b-59, Sachivalayanagar, Vanasthalipuram, Hyderabad-070,
Ph.No. 8464077608.
Counsel for Appellant

కళల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 11: కళల పట్ల ఆసక్తి పెంచుకుని ప్రతిభపాటవాలు ప్రదర్శించి గుర్తింపు పొందాలని ప్రముఖ మధుభని చిత్రకారుడు చంద్రభూషణ్ కుమార్ సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయ సంస్థలో మధుభనీ చిత్రకళా వర్క్‌షాప్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే వర్క్‌షాప్ కళల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించి నిష్ణాతులను చేసేందుకు ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాకారుడు నూతన్, ప్రిన్సిపాల్ రాము, వైస్ ప్రిన్సిపాల్ రాములు, శ్రావణి, చిత్రకళా ఉపాధ్యాయినులు కిరణ్మయి, కరుణ తదితరులు పాల్గొన్నారు.

వర్క్‌షాప్ ప్రారంభించి మాట్లాడుతున్న చంద్రభూషణ్ కుమార్ తదితరులు

వ్యక్తి అదృశ్యం..

దుండిగల్ ,ఫిబ్రవరి 11: వ్యక్తి అదృశ్యమైన ఘటన దుండిగల్ పీఎస్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్‌కు చెందిన సీహెచ్ మారతమ్మ తన కొడుకు రాజు (32) తో కలిసి ఐదేండ్ల క్రితం నగరానికి వచ్చి బహదూర్ పల్లిలోని పోచమ్మ ఆలయం వద్ద ఉంటున్నారు. రాజుకు రెండేండ్ల క్రితం కేజీయాతో వివాహమైంది. ఈనెల1న ఇల్లు ఖాళీ చేసే విషయంలో తల్లి, భార్యతో రాజు గొడవపడ్డాడు. అనంతరం ఎవరికీ చెప్పకుండా ఇంట్లోంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు.ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు రాజుకు ఫోన్ చేసినా స్పందన రాలేదు. అతని కోసం వెతికినా ఫలితం లేదు. దీంతో మంగళవారం దుండిగల్ పోలీసుకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

దుండిగల్ : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. పలువురు బీఆర్ ఎస్ కార్యకర్తలు, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మాజీ కౌన్సిలర్లు, సంక్షేమ సంఘాల నాయకులు మంగళవారం శంభీపూర్ లోని ఆయన కార్యాలయంలో కలిశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్ అనంత స్వామి ఉన్నారు.

దూర విద్య ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 11: ఉస్మానియా యూనివర్సిటీ దూర విద్యా కేంద్రమైన ప్రొఫెసర్ జి.రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్సీడీఈ)లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు పీజీఆర్ ఆర్సీడీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ జీబీ రెడ్డి తెలిపారు.

యూజీసీ నిబంధనల మేరకు వివిధ కోర్సులకు ప్రతి ఏటా రెండు దఫాలుగా ప్రవేశాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా రెండో దఫా మార్చి 31వ తేదీ వరకు ప్రవేశాలు నిర్వహిస్తామని ప్రకటించారు. వివిధ పీజీ, యూజీ, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులతో కలిపి మొత్తం 72 ఓపెన్ డిస్టెన్స్ లెర్నింగ్ కోర్సులను అందిస్తున్నట్లు వివరించారు. కోర్సుల వివరాలు, నిబంధనలు, ఫీజు వివరాలు తమ వెబ్ సైట్ www. oucde. netలో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.

అందులో లాగిన్ అయి దరఖాస్తు ఫారం నింపాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ఫీజు, కోర్సు ఫీజు, పరీక్ష ఫీజులను ఆన్‌లైన్ విధానంలోనే చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు 88861 11690, 040–27097177, 040–27098350 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

17 నుంచి సెల్ట్ తరగతులు

ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలోని సెంటర్ ఫర్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ (సెల్ట్)లో ఈనెల 17వ తేదీ నుంచి తరగతులను నిర్వహించనున్నట్లు సెల్ట్ డైరెక్టర్ ప్రొఫెసర్ సవీన్ సౌడ ఒక ప్రకటనలో తెలిపారు. 'ఎ సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఇంగ్లిష్ కమ్యూనికేషన్ స్కిల్స్ అండ్ పర్సనాలిటీ డెవలప్ మెంట్' పేరుతో నిర్వహించే రెండు నెలల కోర్సుకు ప్రతిరోజూ ఉదయం ఆరున్నర నుంచి ఎనిమిది గంటల వరకు ప్రత్యేక బ్యాచ్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవార